



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 15 మార్చి 2025 3 పేజీలు

## పోలీస్ కస్టడిలోని యువకుడు

# అనుమానాస్పద మృతి

### - బంధువుల ఆందోళన





**సూర్య - మోపాల్**

పోలీస్ కస్టడీలో ఉన్న యువకుడు అనుమానా స్పదంగా మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లాలో కలకలం రేపింది. యువకుడు మృతి చెందడంతో బంధువులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే పెద్దపల్లి జిల్లాకు చెందిన సంపత్ (32)జగిత్యాల జిల్లా కేంద్రంలో మ్యాన్ పవర్ కాన్సల్టేన్సీ నిర్వహిస్తున్నాడు. కాగా కొంత మందిని దుబాయ్‌కి పంపించాడు. అక్కడ మోసపోయిన బాధితులు నిజామాబాద్ జిల్లాలోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దింతో సైబర్ క్రైమ్ పోలీసులు ఇటీవల సంపత్‌తో పాటు మరొకరిని అదుపులోకి తీసు కోని రిమాండ్‌కు తరలించారు. విచారణ నిమిత్తం వారిని కోర్టు అనుమతితో రెండు రోజుల క్రితం పోలీసులు తమ కష్టడికి తీసుకున్నారు. గురువారం విచారణ నిమిత్తం జగిత్యాలలోని కాన్సల్టేన్సీకి తీసుకెళ్లారు. అనంతరం రాత్రి సమయంలో తిరిగి వస్తుండగా అస్వస్థకు గురైనట్లు సమాచారం. పోలీసులు నిజామాబాద్ జీజీఎచ్‌కు తరలించగా అస్పత్రిలో సంపత్ మృతి చెందాడు. ఈ విషయమై సమాచారం ఇవ్వడంతో కుటింబీకులు, బంధు వులు శుక్రవారం ఉదయం అస్పత్రికి చేరు కున్నారు. అనంతరం అస్పత్రి వద్ద రోడ్డుపై ఆందోళన చేపట్టారు. పోలీ సులు కొట్టడంతోనే సంపత్ మృతి చెందడని ఆరోపిం చారు. తమకు న్యాయం చేసే వరకు అక్కడి నుండి కదలబోమని భైఠయిం చారు. దింతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.



# ఘనంగా హోలీ సంబురాలు..

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో హోలీ పండుగ వేడుకలను చిన్నారులు,మహిళలు పెద్దలు తారతమ్యం లేకుండా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. హోలీ పండుగ సందర్బంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీసులు సీఐ రవీంద్ర నాయక్, ఎస్ఐ బొజ్జ మహేష్, పోలీసు సిబ్బందితో కలిసి హోలీ జరుపుకున్నారు. ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సందడి చేశారు. అనంతరం పట్టణ కేంద్రం లో పద్మ శాలి భవన్ లో పద్మ శాలి యువకులు రంగులు చల్లుకొని హోలీ పండుగ జరుపుకున్నారు. పట్టణ కేంద్రం లో ప్రధాన వీధుల్లో యువతీ యువకులు తిరుగుతూ రంగులతోమునిగి తేలారు. యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నారు.పలు విధుల్లో యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ హోలీ సంబురాల్లో మునిగి తేలిపోయారు. యువత ఒకరికొకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.







# నేటి నుండి దక్షిణ కాశీలో బ్రహ్మోత్సవాలు



**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశిగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుండి ఈనెల 19వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించినట్లు, వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పద్మ శ్రీధర్ తెలిపారు. కాగా బ్రహ్మోత్సవాలలో తొలి రోజు స్వామివారికి పుణ్యవచనం, మాతృకా నంది, అంకురార్పణ, అఖండ దీపారాధన, రుద్రాభిషేకం, ఆలయ ప్రాంగణంలో ఉన్న మాతా భువనేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. బ్రహ్మోత్స వాలకు మండలం నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు.

## తల్లడిల్లుతున్న పేగు బంధం

# కరుణించని దైవత్వం...

- అరుదైన వ్యాదితో బాధపడుతున్న నిఖిలేష్
- నిఖిలేష్ తల్లిదండ్రులైన ముసుకు నవీన్ మనోజల కన్నీటి పర్వం...
- ఆర్థిక సహాయం కోరుతున్న తల్లిదండ్రులు



**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామంలో ముసుకు నవీన్ రెడ్డి మనోజ దంపతులకు ఒక్కగానొక్క కుమారుడు నిఖిలేష్ ను ఎంతో అల్లారుముద్దుగా పెంచుకుంటూ ఉన్న తరుణంలో వారి కుటుంబంలో ఒక్కసారిగా దేవుడు ఉలికి పాటను కలగజేశాడు. అందరు పిల్లల లాగే ఆడుతూ పాడుతూ కళ్ళ ముందు తిరుగుతున్న నిఖిలేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో సాధారణ వైద్యాన్ని అందిస్తూ వారి తల్లిదండ్రులు చేస్తున్న కృషి పిల్లాడిని మళ్లీ ఆడుతు పాడుతు కనిపిస్తాడని అనుకున్నారు. కానీ నిఖిలేష్ తల్లి దండ్రుల ఆశలు దేవుడు నిరాశపరిచి దుఃఖాన్ని మిగిల్చాడు. నిఖిలేష్ తల్లిదండ్రులు సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబం మీరు నిఖిలేష్ కు వ్యాధి తగ్గకపోవడంతో హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో కుమారుడికి పరీక్షలు చేయించగా చాలా అరుదైన వ్యాధి మిక్స్ ఫెనో టైప్ ఆటిట్యూట్ లుకేమియా క్యాన్సర్ వ్యాధి బయటపడింది. ఇది తెలిసిన తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకులారు. అయినప్పటికీ కుమారుని బతికించుకోవడానికి వారి తాహతకు మించి 14 లక్షల రూపాయలు ఖర్చు చేసి వైద్యం అందించారు. కానీ నిక్లేష్ శరీరంలో ప్రవేశించిన మహమ్మారి సాధారణ ఖర్చులకు తగ్గకుండా 60 లక్షల రూపాయలను బలి తీసుకుం టానని నిఖిలేష్ తల్లిదం డ్రులను బాధపెడుతూ వస్తుంది. అందరి లాగే సాధారణ జీవితం గడుపుతున్న మూసుకో నవీన్ దంపతుల బాధ వర్ణనాతీతం ఎవరికి చెప్పుకున్నా ఇట్టి బాధ ఎవరూ తీర్చలేనిది. వీరు కుమారుని యొక్క జీవితం కోసం మొక్కని దేవుడు లేదు. కానీ ఇప్పుడు కనబడని దేవుడు వీరిపై కరుణ చూపించకపోవడంతో కనిపించే దేవుళ్ళమైన మానవరూపమైన మనపై ఆధాంపడి ప్రాణ బిక్ష పెట్టా లని తోచినంత సహాయాన్ని అందించాలని చేతులెత్తి మొక్కుతూ వేడుకుంటున్నారు. ఇప్పుడు దేవుడు ఎక్కడో లేదు మానవ రూపంలో మనలోనే ఉన్నాడనేది నిరూపిం చుకోవాల్సిన అవసరం మనపై ఎంతైనా ఉంది. మన వంతు సహాయాన్ని అందిస్తూ మనందరం కూడా నిఖి లేష్‌ను మళ్లీ మన అందరిలో తిరగాలని కోరుకుంటూ సహాయం చేసే అవసరం ఎంతై నా ఉంది. మీరు సహాయం కోసం 9494 7191 97కు ఫోన్ పే ద్వారా తోచినంత ఆర్థిక సహాయాన్ని అందించాలని వారి తల్లి దండ్రులు కోరుతున్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య వేల్పూర్:**



వేల్పూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఈరోజు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రశ్నించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిని సస్పెండ్ చేయడం సిగ్గుచేయడానికి దీనికి నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది అని వారన్నారు అసెంబ్లీలో ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రశ్నిస్తున్న గొంతుకలను సస్పెండ్ చేస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేయలేక అర్థం గాక సమస్యలను పక్కదోవ పట్టించడానికి ఇదంతా డ్రామా అని బి ఆర్ ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు దాన్ని తప్పు దోవ పట్టిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్దాలు ప్రచారం చేయడం అలవాటుగా మారింది అన్నారు. ఈ అబద్ధాలు ప్రచారం చేసే శ్రద్ధ ప్రజా సమస్యల మీద ఉన్నట్లయితే ప్రజలకు కొద్దిగా అయినా మేలు జరుగుతుందని ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ఏం కావాలా ఇచ్చిన ఆరుగారంటీలు అమలు చేయడానికి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. లేదంటే త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రేగుళ్ళ రాములు, జిల్లా మహిళా నాయకురాలు నిరడి భాగ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ పిట్ల సత్యం, వేల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బబ్బులు ప్రతాపరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నోముల రవీందర్, సుంకరి రాము, నయీమ్, కమ్మర్ ప్రసాద్ ,శ్రీనివాస్ గౌడ్, లోలం మైపాల్, రమ్మన్న పెట్ నరేందర్, సుమన్, మోహన్ దాస్, సౌదదాస్, పట్కరి అశోక్, కన్న పెల్లి దత్తు ,చాకలి మహిపాల్, ద్యవల్ల సుభాష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడి పై సస్పెన్షన్ ఎత్తి వేయాలి

## - కామారెడ్డి బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కామారెడ్డి**



MLA జగదీశ్వర్ రెడ్డి ని ఈ బడ్జెట్ సెషన్ నుండి అక్రమంగా సస్పెన్షన్ విధించినందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వ మరియు CM రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. మాజీ మంత్రి MLA జగదీశ్వర్ రెడ్డి ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ చేసినందుకు నిరసనగా మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, BRS పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దీన్ ల ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా BRS పార్టీ అద్వర్యంలో శుక్రవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ మరియు CM రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. దిష్టి బొమ్మ దహన కార్యక్రమం అనంతరం BRS పార్టీ నాయకులు మాట్లాడుతూ MLA జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో వారి మాయమాటలను ఎండగడుతూ మాట్లాడినందుకు MLA జగదీశ్వర్ రెడ్డి పై విదించిన అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ లోని 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు కాంగ్రెస్ పార్టీని వారి ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించారు. ఈ దిష్టి బొమ్మ దహన కార్యక్రమంలో BRS పార్టీ సీనియర్ నాయకులు పిప్పిరి అంజనేయులు, జూకంటి ప్రభాకర్ రెడ్డి, గట్టగోని గోపిగౌడ్, గెరిగంటి లక్ష్మినారాయణ, కుంబాల రవి యాదవ్, బల్వంత్ రావు, మల్లేష్ యాదవ్, చెలిమెల భాను ప్రసాద్ మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలో హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాలలో హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి చిన్నారులు, యువత, మహిళలు, కుల సంఘాల సభ్యులు సహజ సిద్ధమైన రంగులను చల్లుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో ఉదయం నుండి మండలంలో సందడి నెలకొంది. వివిధ గ్రామాల లో యువత డిజే బాక్స్ లు పెట్టి నృత్యాలు చేస్తూ రంగులు పూసుకుని హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో హెూలీ ఉత్సవాల లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, వి డి సి అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మాజీ విడిసి అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. హెూలీ పండుగను మండలంలో ఆనందోత్సవాల మధ్య ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు

# వాగులో పడి ఒకరి మృతి

**సూర్య మాక్లూర్**



ప్రమాదవశాత్తు వాగులో పడి ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ కథనం ప్రకారం మండలంలోని గుంజీలి గ్రామానికీ చెందిన గొపు బోజన్న (50) అనే వ్యక్తి వాగులో మోటార్ బిగిస్తుండగ ప్రమాదవశాత్తు కాలు జారీ పడి మృతి చెందడం జరిగింది.మృతిని భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎస్సార్ ఫౌండేషన్ చేయూత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన కొలుపుల రాజశేఖర్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగొని రాజగౌడ్ విషయాన్ని ఎస్సార్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డికి వివరించగా, వెంటనే స్పందించిన సుభాష్ రెడ్డి బాధిత కుటుంబానికి పదివేల రూపాయలను పంపించారు. ఈ మేరకు శుక్రవారం సొసైటీ చైర్మన్ రాజాగౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు పెంజర్ల సతీష్ రెడ్డి, సంతోష్ సభ్యులు ఉన్నారు

# పలు కాలని కూడలిలలో కామ దహన కార్యక్రమాలు

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్, చావడి, పాన్ గల్లి, ఉద్మీర్ గల్లి, కుమ్మర్ గల్లీ తదితర కాలనీలలోని కూడలిలలో ఫాల్గుణ మాస శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారం రోజున వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించి కామదహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కామ దహనాన్ని మనిషిలోని కామ, క్రోధ, తదితర చెడు అలవాట్లను దహించి వేసేదిగా, ఇలా కామ దహనం అనేది అనేక విశేషాలు గలదిగా ప్రఖ్యాతి చెందిందన్నారు. ఆర్యసమాజ్ ప్రతినిధులు ప్రదీప్ గుప్తా, కొత్త రాజేశ్వర్, వీరశైవ సమాజ్ ప్రతినిధులు కర్నె గంగారాం, పురాణే అజయ్ కుమార్ తదితరులు పట్టణ పురప్రముఖులకు ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ కామ దహన కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల గుండా డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ సహజ సిద్ధమైన కలర్లు చల్లుకుంటూ హెూలీ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాలలో హెూలీ సుఖసంతోషాలు నింపాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అడ్వకేట్ అతిమాముల శ్రీధర్, కృష్ణమూర్తి, కొడిపాక ఆంజనేయులు, వెంకటేశం, శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న డీఎస్పీని సన్మానించి హెూలీ సంబరాలు జరుపుకున్న పాత్రికేయులు...!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డిలో గత రెండు సంవత్సరాల తొమ్మిది నెలల పాటు డిఎస్పీగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న డి.ఎస్.పి శ్రీనివాసులను శుక్రవారం స్థానిక పాత్రికేయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు అందించిన సేవలను వారు కొనియాడారు. వయోభేదం లేకుండా అందరిని ఆత్మీయంగా పలకరించే డీఎస్పీ శ్రీనివాసులు సేవలు మరోసారి వారు స్మరించుకున్నారు. తనను సన్మానించిన పాత్రికేయ మిత్రులకు బదిలీపై వెళ్తున్న డిఎస్పి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, ఆకుల వెంకట్, గోనె శ్రీకాంత్, జక్కుల సంతోష్ కుమార్, బీసీ సంఘం జిల్లా నాయకులు చింతల శంకర్,నేత తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో తాండూర్ త్రిలింగ రామేశ్వరాలయ ప్రస్తావన చేసిన ఎమ్మెల్యే

**సూర్య, నాగిరెడ్డిపేట్**




మండలంలోని తాండూర్ శ్రీ లింగ రామేశ్వర ఆలయం పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం హైదరాబాద్ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చాలా ప్రదేశాలు ఉన్నాయని అందులో ముఖ్యంగా తాండూరు గ్రామంలోని అతి ప్రాచీన శైవ క్షేత్రమైన త్రిలింగ రామేశ్వరాలయం పర్యట కేంద్రంగా ఏర్పాటు చేస్తే చాలా అభివృద్ధి చెందుతుందని అసెంబ్లీలో చర్చించారు. రాష్ట్రస్థాయిలో శ్రీ లింగ రామేశ్వర ఆలయ ఖ్యాతిని చాటి చెప్పే ప్రయత్నం చేసి, తెలంగాణ రాష్ట్ర టూరిజం పాలసీలో మన దేవాలయం యొక్క పేరును చేర్చి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించడానికి ప్రయత్నం చేసినందుకు ఎమ్మెల్యే మదర్ మోహన్ రావుకు త్రిలింగ రామేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మ దత్తు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెండ్‌కు

# నిరసనగా సిఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అందుకు స్పీకర్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని అమానుషంగా ఈ బడ్జెట్ సమావేశాలు అయ్యేవరకు సస్పెండ్ చేసినందుకు నిరసనగా శుక్రవారం సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట బి ఆర్ ఎస్ పార్టీ నేతలు దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ. సిఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా పరిపాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా గురువారం నిర్వహించిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతుండగా అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు అడుగడుగునా అడ్డుకోవడంతో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ సభ మీ ఒక్కరిదీ కాదు అన్నాడని ఆయనను స్పీకర్ ఈ బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు జగదీష్ రెడ్డి నీ సస్పెండ్ చేసినట్లు ప్రకటించారని ఆయన తెలిపారు. ఇందుకు స్పీకర్‌ను అవమానించినట్లు ఉందని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకపక్ష నిర్ణయంతో కుట్రపన్ని సస్పెండ్ చేశారని వారు మండిపడ్డారు. అలాగే బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆదేశాలమేరకు సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశామని వారు చెప్పారు. ఈ కార్య క్రమంలో ఎల్లారెడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు, డి సి సి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎరులసాయిలు, శ్రవణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ దేవదాస్, ఇమ్రాన్, బరకత్, కృష్ణా రెడ్డి, మల్లారెడ్డి, నాగం రాజయ్య, అరవింద్ గౌడ్, యువ నాయకుడు బబ్లు, విఠల్, నాగరాజు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్ష

**సూర్య రెంజల్**



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తి అయ్యేవరకు వివిధ రకాల ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన దీక్షలను చేపట్టడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య అన్నారు. రెంజల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షల కార్యక్రమాలు చేపట్టారు. సుప్రీం కోర్ట్ తీర్పు వచ్చిన రోజే నిండు శాసన సభలో మాటిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతాం అని చెప్పి.. దానికి విరుద్ధంగా ఫలితాలు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వర్గీకరణ పూర్తయ్యేవరకు అన్ని రకాల ఉద్యోగ నియామకాలను ఆపాలి. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి, ఎమ్మెస్పి నాయకులు జాధవ్ ఫకిర నాయక్, బండారి భూమన్న, సాయిలు, వడ్డెన్న, గంగారా, అబ్బయ్య, బండారి అశోక్, బండారి రాములు, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరి పంటలను పరిశీలించిన అధికారులు

**సూర్య రెంజల్**



మండలంలోని నీల శివారులోని పసుపు వాగు ప్రాంతంలో ఎండి పోయినటువంటి పంటలను ఉన్నతాధికారుల పరిశీలించారు. పసుపు వాకు ప్రాంతంలో సుమారు 100 ఎకరాలకు పైగా పంటలు వేసిన వాటికి సాగునీరు అందలేక ఎండిపోయి పంటలను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఇరిగేషన్ ఏఈ భుజేందర్ స్థానిక రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. వాగు ప్రాంతంలో భూగర్భ జలాలు ఎండిపోవడంతో, బోరుల నుండి నీరు రాకపోవడంతో పంటలకు కావలసిన సాగునీరు కాలువ అందుబాటు లేకపోవడంతో పంటలు ఎండిపోవడానికి జరుగుతుందని అధికారులు తెలిపారు. వీరి వెంట మండల మాజీ ఎంపీపీ యోగేష్, స్థానిక రైతులు తదితరులు ఉన్నారు.

## కొండపూర్‌లో నేడు కుస్తీ పోటీలు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో నేడు మధ్యాహ్నం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హెూలీ పండుగ అనంతరం మరుసటి రోజు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్న మూడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నమన్నారు. టెంకాయ కుస్తీ మొదలుకొని రెండు తులాల వెండి కడియం వరకు బహుమతులు కుస్తీ విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా ప్రాంతాలకు చెందిన మల్లయోధులు కుస్తీ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**- బంజారా సేవా సంఘం జిల్లా ఇంచార్జ్ సురేందర్ నాయక్**

**సూర్య,లింగంపేట్**



సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని ప్రభుత్వం అధికారంగా లింగంపేట్ మండల కేంద్రంలో నిర్వహిస్తుందని జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని బంజారా సేవా సంఘం జిల్లా ఇన్చార్జి సురేందర్ నాయక్ తెలిపారు. శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలో గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 మండలాల గిరిజనులు ప్రతి తాండల నుండి భారీ ఎత్తున వచ్చి జయంతిని విజయవంతం చేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ రథంతో జివిఎన్ఆర్ గార్డెన్ వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల అధ్యక్షుడు గనునాయక్, లింబీస్ నాయక్, తాజా సర్పంచ్ పరశురాం, వినోద్ నాయక్, దశరథ్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, మోతి రామ్, శంకర్, మండల నాయకులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా అంబరానంటిన హెూలీ సంబరాలు

**సూర్య, నాగిరెడ్డి పేట్**




నాగిరెడ్డిపేట్ మండలంలోని 25 గ్రామపంచాయతీలో హెూలీ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. చిన్న పెద్ద యువతి యువకులు అధికారులు ఉద్యోగులు అనే తేడా లేకుండా అందరూ హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు, యువతీ యువకులు, ఒకరికొకరు రంగులు చల్లుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు ద్విచక్ర వాహనాలపై వీధుల్లో కేరింతల కొడుతూ ప్రదర్శన చేపట్టారు.

## ఘనంగా హెూలీ సంబరాలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఘనంగా హెూలీ పండగను జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు యువతీ, యువకులు రంగులు చల్లుకుంటూ కేరింతల మధ్య హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. ( గురువారం ఆయ గ్రామాల ప్రధాన కూడలీల వద్ద కామ దహనం చేశారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో యువకులు ఉత్సాహంగా హెూలీ సంబరాలను ఎలాంటి గొడవలకు తావివ్వకుండా రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## అట్టహాసంగా హెూలీ వేడుకలు...

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం హెూలీ పండుగను అట్టహాసంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు, యువకులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తీరొక్క రంగులను ఒకరికొకరు చల్లుకుంటూ ప్రధాన కూడళ్లలో నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకుల వీధుల గుండా తిరుగుతూ కేరింతల కొడుకు రంగులు చల్లుకొని ఒకరినొకరు అలింగనం చేసుకుని సంతోషంగా హెూలీ పండుగను జరుపుకోవడంతో మండల కేంద్రం రంగుల మయంగా మారింది. హెూలీ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. యువకులు మాట్లాడుతూ. హెూలీ పండుగ లాగానే అందరి జీవితాలు రంగుల మయం కావాలని కోరుకున్నారు.

## హెూళి రంగుల కేళి

**సూర్య మాక్లూర్**



తెలుగు నెలల్లో చివరిది పాల్గుణ మాసం. ప్రతి సంవత్సరం పాల్గుణ పౌర్ణమి హెూళి పర్వదినాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మండల వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం హెూళి పండగ ఘనంగా జరుపుకున్నారు. వసంత కాలంలో వచ్చే పండగ కాబట్టి పూర్వం ఈ పండుగను వసంతోత్సవం పేరిట జరుపుకునేవారు. అత్యంత వైభవంగా జరుపుకునే పండగల్లో హెూళి ఒకటి. హెూళి అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థం. చిన్న,పెద్ద అనే తేడా లేకుండా హెూళి పండగను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు.

## మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండల కేంద్రంలోని బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి తమ యొక్క ప్రేమను చాటుకున్నారు. అలాగే బిఆర్ఎస్ నాయకులు హైదరాబాదు వెళ్లి ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మండల ఉపాధ్యక్షులు రేగుళ్ల రాములు సోషల్ మీడియా ఇన్చార్జ్ పిట్ల సత్యం, మహిళా నాయకురాలు నీరడి భాగ్య, వేల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండలంలో హెూలీ వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలోని తాడి బిలోలి, కందకుర్తి, బాగేపల్లి గ్రామాలలో గురువారం రాత్రి కామ దహన (హెూలీ) వేడుకలను నిర్వహించారు. ఉదయం నుండి చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు రంగులతో హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. సాంప్రదాయ ఆచారాల మేరకు గ్రామాలలో మహాశివరాత్రి పురస్కరించుకున్న తర్వాత వచ్చే పౌర్ణమి సందర్భంగా హెూలీ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. హెూలీ వేడుకల్లో చిన్న- పెద్ద అనే తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటూ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, యువతి,యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.